జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :156 పేజీలు 8 వెల : 5 ఆదివారం 12 ఏప్రిల్ 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో

మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489




నేడు ఇంటర్ ఫలితాలు విడుదల





- ప్రజల సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగాలి
- ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలి
- కార్యకర్తల కోసం ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్'
- శిక్షణా తరగతుల్లో టిడిపి అధినేత చంద్రబాబు

# క్లీన్ పాలిటిక్స్.. పాజిటివ్ ఓటింగ్

క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు.

అమరావతి: పాజిటివ్ ఓటు పెరగాలని, క్లీన్ పాలిటిక్స్ మన లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరుగుతున్న శిక్షణా తరగతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా హాజరవుతున్నారు. పార్టీ సీనియర్ నేతలతో నేతలు, కార్యకర్తలకు టీడీపీ అధినాయకత్వం శిక్షణ ఇప్పిస్తోంది. శిక్షణ తీసుకుంటున్న నేతలు, కార్యకర్తలతో కాఫీ తాగుతూ తన అభిప్రాయాలను సీఎం పంచుకున్నారు. రాజకీయాల్లో, పరిపాలనలో గత పరిణామాలు, ప్రస్తుత సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలను కార్యకర్తలకు వివరించారు. క్షేత్రస్థాయిలో వివిధ పథకాలు, కార్యక్రమాల అమలుపైనా నేతలు,

మిగతా 2లో



2లో..

# జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు

హార్బర్‌ని ప్రైవేటు పరం చేసే ప్రసక్తేలేదు

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




2లో..

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్

# ఆసక్తికర కామెంట్లు



అమరావతి: మంత్రి టీజీ భరత్ వ్యాయామం చేస్తూ బల్లపైకి ఎగురుతున్న వీడియోపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అడ్డంకులు అధిగమిస్తున్నారంటూ లోకేశ్ ఎక్స్‌లో సరదా పోస్టు పెట్టారు. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలపాలనేది ప్రభుత్వం లక్ష్యమని లోకేశ్ స్పష్టంచేశారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది


హైదరాబాద్:పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. మహిళలను తక్కువ అంచనా వేస్తున్నారనే అపవాదును దేశానికి తీసుకురావద్దని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.?

# క్లీన్ పాలిటిక్స్..పాజిటివ్ ఓటింగ్



కార్యకర్తల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను... ప్రత్యర్థి పార్టీ దుర్మార్గాలను సామాన్య కార్యకర్తలైనా మెరుగ్గా విశ్లేషించేలా అవగాహన పెంచుకోవాలని నేతలకు ముఖ్యమంత్రి దిశానిర్దేశర చేశారు. జగన్ మావిగన్ విమర్శలకు అమరావతి అభివృద్ధే సరైన సమాధానం ఇస్తుంది. పిచ్చిపట్టినట్లు చేసే మావిగన్ ప్రకటనలకు ప్రజలే సమాధానం చెబుతారు. అభివృద్ధి అనేది ఒకచోట ఆగేది కాదు. హైదరాబాద్‌కు ఓఆర్ఆర్, ఎయిర్‌పోర్టు, ఐటీ రంగం ఆదాయాన్ని పెంచాయి. సైబరాబాద్ వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతూనే ఉంది. అమరావతి కూడా ఇదే తరహాలో అభివృద్ధి చెందుతుందని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తల ఆర్థిక బలోపేతానికి ఇ3 కార్యక్రమం అమలు చేస్తామని ప్రకటించారు. 'క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టాం... క్లీన్ ఎనర్జీని ఎంకరేజ్ చేస్తున్నాం... క్లీన్ పాలిటిక్స్ కూడా చేస్తున్నాం. క్లీన్ పాలిటిక్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా టీడీపీని నిలిపేలా కార్యకర్తలు పని చేయాలి. పాజిటివ్ పాలిటిక్స్ చేయాలని... పాజిటివ్ ఓట్లు పెంచుకోవాలి... గతానికంటే టీడీపీ ఓట్ బ్యాంక్ పెరగాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. ప్రభుత్వం పడుతున్న కష్టాన్ని కూడా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని నేతలకు తెలియజేశారు. పార్టీ నేతలు, కార్యకర్తల కోసం ఇ3 ప్రోగ్రాం తీసుకొస్తామని చెప్పారు. నీతి, నిజాయితీలతో కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 'ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్' కార్యక్రమం చేపడతామన్నారు. 'నా కుటుంబం కోసం ఏ విధంగా ఆలోచన చేశానో... టీడీపీ కుటుంబం కోసం అదే విధంగా ఆలోచన చేస్తున్నా' అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఎప్పుడు ఎన్నికలొచ్చనా..అవి కెసిఆర్ ఎన్నికలే



హైదరాబాద్: ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుం టున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మీదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు..

కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.

## లాయర్ ఫిర్యాదుకు ప్రతిగా మంగ్లీ కేసు

హైదరాబాద్:ప్రముఖ సింగర్ మంగ్లీ తనను సుభా సియపోగు అనే న్యాయవాది వేధిస్తున్నానంటూ నార్సింగి పోలీసులను ఆశ్రయించారు. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరిస్తున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మంగ్లీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తాను రూ.150 కోట్ల మోసానికి పాల్పడ్డానంటూ సుభా సింగబోష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంగ్లీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని ఆమె స్పష్టం చేశారు. మార్చి 21న సుభా సియపోగు పేరుతో ఒక వ్యక్తి తనను పరిచయం చేసుకున్నాడని,

అప్పటి నుంచి అమర్యాదగా, బెదిరించే ధోరణిలో మాట్లాడుతున్నాడని ఫిర్యాదులో వివరించారు. తనను కలవాలని సదరు వ్యక్తి తీవ్ర ఒత్తిడి చేశాడని, అందుకు నిరాకరించడంతో సోషల్ మీడియాలో, బయట అప్రతిష్ట పాలు చేస్తానని బెదిరించినట్లు మంగ్లీ ఆరోపించారు. తనకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్లు ఉన్న వీడియోలను చూపించి, మరో వ్యక్తితో కలిసి తనపై అవమానకర వ్యాఖ్యలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ పరిణామాల వల్ల తన కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, తన వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతింటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మంగ్లీ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన నార్సింగి పోలీసులు, నిందితుడు సుభా సింగబోష్‌పై బిఎన్ఎస్ సెక్షన్లు 79, 351(3) కింద కేసు నమోదు చేశారు. అయితే ఇప్పటికే మంగ్లీపై పంజగుట్ట స్టేషన్‌లో న్యాయవాది కేసు నమోదు చేశారు. దీంతో పరస్పరం కేసులు నమోదు అయ్యాయి.


# జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు



నెల్లూరు:జువ్వలదిన్నె హార్బర్‌పై పుకార్లు, అసత్య ప్రచారాలు నమ్మొద్దని.. హార్బర్‌ని ప్రైవేటు పరం చేసే ప్రసక్తేలేదని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణపట్నం పోర్టుకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని ప్రస్తావించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 2008లో కృష్ణపట్నం నుంచి వాడరేవు వరకు ఎలాంటి పోర్టులు రాకూడదని జీవో ఎంఎస్ నంబర్- 40 ఇచ్చారని గుర్తుచేశారు. శనివారం నెల్లూరులో సోమిరెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టుపై పెత్తనం కోసం తండ్రిని అడ్డం పెట్టుకుని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జీవో తెప్పించారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహించారు. పోర్టులు, హార్బర్లు, చివరకు జెట్టీలు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలోనే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె హార్బర్‌లు వచ్చాయని తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సహకారంతో హార్బర్ తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా 900 మీటర్ల జెట్టీతో హార్బర్ తెచ్చామన్నారు. బ్లూ రివల్యూషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ.130కోట్లు, టీడీపీ ప్రభుత్వం రూ.150కోట్లు నిధులతో జువ్వలదిన్నె హార్బర్‌ని తాము తీసుకువచ్చామని తెలిపారు. జగన్ ఈ నెల 15వ తేదీన జువ్వలదిన్నెకి వస్తానంటున్నారని.. ఏమి చెప్పేందుకు జగన్ వస్తున్నారని ప్రశ్నించారు. పోర్టులు, హార్బర్‌లు, జెట్టీలు రాకుండా జీవో తెప్పించానని చెబుతావా? ఐదేళ్లపాటు జువ్వలదిన్నె హార్బర్ పూర్తి చేయలేకపోయామని చెబుతావా? అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. వైఎస్‌ని అడ్డుపెట్టుకుని జగన్ అడ్డగోలు జీవోలు తెచ్చారని మండిపడ్డారు. జగన్ ముఖ్యమంత్రిగా పనిచేశావని... నోటికొచ్చినట్లుగా మాట్లాడవద్దని హితవు పలికారు. రూ.288కోట్ల నిధులు తాము తెస్తే... జగన్ హయాంలో నిర్మించడానికి ఐదేళ్లు పట్టిందని ప్రస్తావించారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మల్టీపర్పస్ జువ్వలదిన్నె హార్బర్‌ని మూడు నెలల్లో మత్స్యకారులకు అందజేస్తామని స్పష్టం చేశారు. జువ్వలదిన్నె హార్బర్‌కి 123 ఎకరాల భూమి ఉందని.. 200 బోట్లు వచ్చి నిలిచే అవకాశం ఉందని వెల్లడించారు. జగన్ ఏ రోజైనా ఢిల్లీకి వెళ్లి, ఒక్క ప్రజా ప్రయోజనకర జీవో తీసుకువచ్చావా..? అని ప్రశ్నించారు. సాగర్ డిఫెన్స్ పరిశ్రమతో మత్స్యకారులకు అత్యాధునిక టెక్నాలజీ, ఉపాధి అందుతాయని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

# చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు

**మరోమారు హెచ్చరించిన ట్రంప్**



న్యూయార్క్: ఇరాన్, అమెరికా దేశాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్న వేళ శనివారం పాకిస్థాన్‌లో రెండు దేశాల మధ్య చర్చలకు దిగారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జేరెడ్ కుష్నర్‌లు ఇప్పటికే పాకిస్థాన్ చేరుకున్నారు. ఇరాన్ ప్రతినిధులు కూడా ఇస్లామాబాద్ వచ్చేశారు. ఈ చర్చలు ఎలాంటి ఫలితాలను ఇస్తాయన్న దానిపై యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇరాన్‌తో అమెరికా చర్చలు జరపనున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇరాన్‌కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ జలమార్గాలను బ్లాక్ చేయడం తప్ప.. ఇరాన్ దగ్గర మరో అస్త్రం లేదని అన్నారు. హోర్ముజ్ జలసంధిని తెరవాలన్నది తమ డిమాండ్ అని తేల్చి చెప్పారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌పై మరిన్ని దాడులు చేస్తామని అన్నారు. అత్యుత్తమ ఆయుధాలతో సైన్యం ఇరాన్‌పై దాడి చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇరాన్ బలగాలు సైనికంగా ఓడిపోయాయని అన్నారు. ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ర్చల ఫలితంతో సంబంధం లేకుండా.. హోర్ముజ్ జలసంధి దానంతట అదే తెరుచుకుంటుందని, త్వరలోనే హోర్ముజ్ జలసంధి తెరుచుకునేలా చేస్తామని అన్నారు. కాగా, ఇరాన్‌తో చర్చల నేపథ్యంలో ట్రంప్ తన సొంత సోషల్ మీడియాప్లాట్ ఫామ్ ది ట్రూత్‌లో ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరుస పోస్టులు పెడుతున్నారు. శుక్రవారం పెట్టిన ఓ పోస్టులో.. 'ఇరాన్ యుద్ధం చేసే దానికంటే.. ఫేక్ న్యూస్ మీడియాను, పబ్లిక్ రిలేషన్స్‌ను హ్యాండిల్ చేయటంలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## 20న మోతెలో భారీ బహిరంగ సభ

**సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు**

జగిత్యాల: జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు,

ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

# పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం



సిద్దిపేట:పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

**పూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి**

హైదరాబాద్: వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి

విశాఖపట్నం,ఏప్రిల్11(ఆర్ఎన్ఏ): చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం


# మహిళల పట్ల మర్యాదగా మసలు కోవాలి పోరుమామిళ్ల మండల జనసేన అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



ఇటీవల ఆర్కే రాధాకృష్ణ వైఎస్సార్సీపీ కుటుంబాలకు చెందిన మహిళలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, వైఎస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాల్లో విమర్శలు అనేవి కేవలం ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపైనే ఉండాలి తప్ప, ఇంట్లోని మహిళలను రాజకీయంలోకి లాగి వారిని కించపరచడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. విలేకరులైనా, రాజకీయ నాయకులైనా ఏ పార్టీకి సంబంధించిన వారైనా సరే, సమాజంలో స్త్రీలకు ఇచ్చే గౌరవానికి భంగం కలగకుండా మాట్లాడటం కనీస ధర్మమని ఆయన గుర్తు చేశారు.

?స్త్రీ అంటే ఒక శక్తి అని, ప్రతి ఇంట్లో వెలుగు నింపే తల్లి, చెల్లి, భార్య రూపంలో ఉన్న ఆడబిడ్డలను గౌరవించడం మన భారతీయ సంస్కృతిలో భాగమని లక్ష్మయ్య కొనియాడారు. రాజకీయ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత కక్షల కోసం మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడటం లేదా వారిని అవమానపరిచే విధంగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, అలాంటి ధోరణిని సమాజంలో ఎవరూ అంగీకరించరని ఆయన స్పష్టం చేశారు. నాయకులు తమ మేధస్సును అభివృద్ధి పనుల గురించి చర్చించడానికి, ప్రజా సంక్షేమానికి కొత్త దారులు వెతకడానికి ఉపయోగించాలే తప్ప, ఎదుటివారి కుటుంబ సభ్యుల వ్యక్తిత్వ హననం చేయడానికి కాదని హితవు పలికారు. స్త్రీలను గౌరవించిన చోటే అభివృద్ధి ఉంటుందని, ఇకనైనా మహిళల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సభలో బిజెపి కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్న గురయ్యా సందేశం

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**




ఈరోజు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పోరుమామిళ్లలో A.P.T.W.R school and hostel లో ఈ కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్న గురయ్య రావడం జరిగినది స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామ్యోజోబ్ మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షంపై మొట్టమొదటి పోరాటం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వివరించడం జరిగినది తర్వాత మున్నెల్లి చిన్నగురయ్య మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలో జన్మించారు 1890 నవంబర్ 28న మరణించారు కుల వ్యవస్థను వ్యతిరేకిస్తూ గులాం గిరి వంటి ప్రసిద్ధ గ్రంథాలు గాంధీజీ కంటే ముందే మహాత్మాగా గౌరవించబడ్డారు జ్యోతిరావు పూలే నాకు స్ఫూర్తి ప్రదాత అని అంబేద్కర్ గారు తెలియజేయడం జరిగింది జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే చేత 1848వ సంవత్సరం మహిళల కోసంపాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది మహిళలు చదువుకుంటే దేశం బాగుపడుతుంది అని నమ్మిన వ్యక్తి జ్యోతిరావు పూలే గారు 1873వ సంవత్సరం సత్యశోధక సమాజం అనే సంస్థను స్థాపించి ఇంకా ఎన్నో సేవలు పోరాటాలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్యామ్యో జోబ్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రమౌళి, హాస్టల్ వార్డెనప్రదీప్, బిజెపి కడప జిల్లా ఓబీసీ కార్యదర్శి మున్నెల్లి చిన్న గురయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలను దోచుకుంటున్న తెలంగాణ సర్కార్.


**ఉదయం న్యూస్ వనపర్తి**



ప్రజలను దోచుకుంటున్నా తెలంగాణ సర్కార్ తెలంగాణ స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖ లో సంస్కరణ ల పేరిట మోసం జరుగుతున్నది అవగాహన లేని అధికారులు అనుభవం లేని మంత్రుల వలన పేదవాడి జేబుకు చిల్లు పడింది ప్రజాసంక్షేమం కోరుకునే పాలకులు ఉండాలి తప్ప ఇలా మోసం చేయడం సమంజసం కాదు ఒక 50 స్టాంపేపర్ కొనాలంటే మీసేవ అప్ లో 1 1రుపాయలు అదనంగా చెల్లించాల్సినే దీని వలన స్టాంప్ పేపర్ కొనాలంటే 11 రూపాయలు సీసీ కాపీ ఈ సి సర్టిఫికెట్ అప్లికేషన్ కు 18 రూపాయలు అదనంగా మీసేవా అప్ లో చెల్లించాల్సిందే .ప్రజలకు మెరుగైన సేవలు అందియాలంటే సాధ్య సాధ్యాలను పరిశీలించాలి అమలు చేయాలి తప్ప కేవలం ప్రభుత్వ ఆదాయం కొరకు కాదు .ప్రజల ఇట్టి సమస్యను అధికారులు గుర్తించి ఇందుకు పరిష్కార మార్గాలు చూపుతూ సాఫ్ట్ వేర్ లో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇటు షేక్ జహంగీర్ తెలంగాణ రాష్ట్ర దస్తావేజులేఖరుల సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపిన నల్లేరు విశ్వనాథరెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( ఎస్ ఏ కాశినాయన )**




సమాజంలో అసమానతలను తొలగించి, విద్యా హక్కును ప్రతి ఒక్కరికీ అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే గారు.

వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గారికి వినమ్ర నివాళులు ప్రజలందరికీ

జ్యోతిరావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలిపిన బద్వేల్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి. ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గారు ప్రజలకు ఎంతో ఆదర్శ ప్రాయుడు కావున ఆయన బాటలో అందరూ ప్రయాణించి సమాజానికి సేవ చేయాలనీ కోరాడు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా లక్ష్య సాధనలో బద్వేలు వ్యవసాయ మార్కెట్ కమిటి ప్రథమ స్థానం - బద్వేలు

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( బికోడూర్ )**




వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ శ్రీమతి నారిశెట్టి సుప్రజ. వ్యవసాయ మార్కెట్ కమిటి బద్వేలు ,2025-26 ఆర్థిక సంవత్సరమునకు శ్రీయుత మార్కెటింగ్ సంచాలకులు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు వారు మార్కెట్ ఫీజు రూ. 2.05 కోట్లు లక్ష్యంగా ఇవ్వగా కమిటి మరియు సిబ్బంది సహకారంతో రూ. 2.21 కోట్లు వసూలు చేసి జిల్లా లక్ష్య సాధనలో మొదటి స్థానం సంపాదించడమైనది. ఇందుకు సహకరించిన బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి విజయమ్మ మేడం గారికి మరియు బద్వేల్ టిడిపి ఇంచార్జి రితీష్ రెడ్డి గారికి , కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు.

# సామాజిక సమానత్వ స్ఫూర్తికి ప్రతీక జ్యోతిరావు పూలే

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్.

## 199 వ జయంతి సందర్భంగా పూలేకు యుటిఎఫ్ ఘన నివాళి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




సామాజిక సమానత్వ స్ఫూర్తికి ప్రతీక మహాత్మ జ్యోతిరావు పూలే అని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు.జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం యుటిఎఫ్ ఆధ్వర్యంలో బద్వేల్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాల వంటి అన్యాయాలపై నిరంతరం పోరాడిన గొప్ప యోధుడని కీర్తించారు. తన జీవితాన్ని పూర్తిగా సమాజానికే అంకితం చేసిన మహనీయుడని, ముఖ్యంగా మహిళల విద్య కోసం, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యే సమాజ మార్పుకు ప్రధాన మార్గమని భావించిన పూలే బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, తన జీవిత సహచరిణి సావిత్రిబాయి పూలే తో కలిసి బాలికల విద్యకు శ్రీకారం చుట్టడం ద్వారా భారతదేశంలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించారన్నారు. సత్యశోధక్ సమాజ్ అనే సంస్థను స్థాపించి సమాజంలో సమానత్వం, సత్యం, న్యాయం కోసం కృషి చేశాడన్నారు. సత్యశోధక్ సమాజ్ ద్వారా కుల వివక్షతను తీవ్రంగా నిరసించడమే కాకుండా ప్రతి మనిషి సమానమేననే భావనను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేశాడన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని, బాల్య వివాహాలను వ్యతిరేకించడంతోపాటు, వితంతు పునర్వివాహాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేశారని తెలిపారు. మహిళలకు సమాజంలో గౌరవం, స్వేచ్ఛ, సమాన హక్కులు ఉండాలని నినదించారని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిన సేవాతత్పరుడన్నారు. సామాజిక సంస్కర్తగా, విద్యావేత్తగా, మానవతావాదిగా ఆయన చేసిన కృషి నేటి సమాజానికి ఆదర్శమని, నేటి పాలకులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పూలేను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేటికీ కొనసాగుతున్న అసమానతలు, కుల వివక్షత, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించడంతోపాటు, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయడం, మహిళా సాధికారతకు పాటుపడటం కోసం నేటి యువత, సామాజిక చైతన్యం కలిగిన ఉపాధ్యాయ లోకం ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే పూలేకు మనం అర్పించే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ వీరదాసరి క్రిస్టఫర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ టి.శివ ప్రసాద్, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, బద్వేల్ మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, ట్రెజరర్ ఎ.లాజరస్, సహాధ్యక్షులు వై.రామయ్య, కార్యదర్శి సి.హెచ్.సాగర్, గోపవరం మండలం ప్రధాన కార్యదర్శి ఎం.రామ చంద్రయ్య, ట్రెజరర్ బి.ఓబన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు డి.కొండయ్య, ఎస్.ప్రసాద్, ఎన్.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ పోలీసులను పరామర్శించిన జిల్లా ఎస్పీ నచికిత్ విశ్వనాథ్.

## మృత్రాలి తల్లిదండ్రులకు పరామర్శ

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




కడప జిల్లాకాజీపేట మండలం రంగాపురం కు చెందిన కీర్తన హత్య కేసు నిందితుడు అయినా వెంకటేష్ చేతిలో గాయపడ్డ పోలీసులను శనివారం కడప జిల్లా ఎస్పీ నచికిత్ విశ్వనాథ్ తో, పాటు మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ లు పరామర్శించారు.. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిందితుడు వెంకటేష్ చేతిలో గాయపడిన కాజీపేట పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీసులు శివయ్య, నరసింహుల తో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించామన్నారు. సంబంధిత ఆసుపత్రి డాక్టర్లతో ఎస్పీ మాట్లాడి నా కానిస్టేబుల్ లకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కీర్తన అనే అమ్మాయిని నిందితుడు వెంకటేష్ ఘోరంగా హత్య చేశాడని ఆయన పేర్కొన్నారు.ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని తెలుస్తోందన్నారు. కీర్తన అనే అమ్మాయి ఇంట్లో ఒంటరిగా ఉండడం గమనించి అమ్మాయి తల్లిదండ్రులు ఎవరు లేరని ఆ అమ్మాయి ఒక్కటే ఉండటానికి గమనించిన వెంకటేష్ అనే నిందితుడు ఈ హత్యకు పాల్పడ్డాడని జిల్లా ఎస్పీ తెలిపారు. గాయపడిన అమ్మాయి కీర్తన ను చికిత్స కోసం హాస్పిటల్ కి తీసుకెళ్తూ ఉండగా మార్గమధ్యంలో మరణించింది అన్నారు. అయితే నిందితున్ని సురక్షిత ప్రాంతానికి మా పోలీసులు తరలిస్తుండగా మధ్యలో పారిపోయేందుకు నిందితుడు ప్రయత్నించాడని అప్పటికే అప్రమత్తమైన కాజీపేట పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడి కోసం గాలించడం మొదలు పెట్టారన్నారు. ఆ సమయంలోనే నిందితుడు వెంకటేష్ పోలీసులపై కత్తితో తిరగబడ్డారని అప్పుడే మా పోలీసులకు పలు గాయాలయ్యాయని ఎస్పీ పేర్కొన్నారు. అయినా నింగిచూడు పారిపోకుండా ఉండాలంటూ పోలీసులు ఎన్నిసార్లు హెచ్చరిక జారీచేసిన నిందితుడు మా వారికి సహకరించలేదని ఆయన పేర్కొన్నారు. విజిలేని పరిస్థితుల్లో నిందితుడు పారిపోతున్న తరుణంలో కాజీపేట పోలీసులు రెండు రౌండ్లు కాల్పులు జరిపారని అందులో ఒక రౌండ్ గాలిలోకి మరో రౌండ్ నిందితుడికి కాలిపై కాల్చారని ఆయన పేర్కొన్నారు. కాలికి గాయమైన నిందితుడిని మా పోలీసులు అదుపులోకి తీసుకొని చికిత్స కోసం కడప రిమ్స్కు తరలించి తగు వైద్యాన్ని అందించారన్నారు. కడప జిల్లాలో మహిళల పట్ల ఎటువంటి నేరాలకు పాల్పడిన అటువంటి వారిపై గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ నచికత్ విశ్వనాథ్ తీవ్రంగా హెచ్చరించారు. పోలీసుల మీద ఎవరైనా నిందితులు తిరగబడితే ధైర్యంగా ఎదుర్కొంటామని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల రక్షణ రౌడీషీటర్ల పై గట్టి చర్యలు తీసుకుంటామన్నారు.క్రిమినల్ చర్యల కు పాల్పడుతున్న ఎంతటి పెద్దవారినైనా సరే కడప పోలీసులు ఉపేక్షించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హత్యగావింపబడ్డ కీర్తన తల్లిదండ్రులతో తాను మాట్లాడడం జరిగిందని నిందితునికి కఠిన శిక్ష పడేందుకు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. మృతురాలి కుటుంబానికి అటు ప్రభుత్వము నుండి ఇటు పోలీసు ఉన్నతాధికారుల నుండి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎవరైనా క్రిమినల్ చర్యలకు పాల్పడితే కడప జిల్లా పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తో పాటు సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొని ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**ఉదయం న్యూస్ వనపర్తి.**

ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి సేవలను ఘనంగా స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం మరియు విద్యా ప్రాధాన్యత కోసం మహాత్మా పూలే చేసిన విశిష్ట కృషి యావత్ సమాజానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ రామావత్ వాల్యానాయక్ , ట్రైకార్ మాజీ చైర్మన్ రాంచందర్ నాయక్ , విష్ణు నాయక్మాజీ ఎంపీ కృష్ణ నాయక్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మిట్టమానుపల్లె చెరువుకు నీరు విడుదల

**మైదుకూరు ఉదయం ప్రతినిధి**



మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ఎస్సార్ 2 జలాశయం నుండి మిట్టమానపల్లె చెరువుకు మరియు రైతుల అవసరాల కొరకు నీటిని మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర,లెక్కలవారిపల్లి మాజీ సర్పంచ్ జయభారత్ రెడ్డి తెలుగు గంగ ఇంజనీర్లు నాగిరెడ్డి, రామ్మోహన్ ను నీటిని వదిలారు. ఈ కార్యక్రమంలో తెలుగు గంగ అధికారులతో పాటు తెలుగుదేశం నాయకులు జాకీరు,పాశం సుధాకర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులకు “అవిగొడ్డలి” అని పేరు పెట్టాలనడం పిచ్చి పీక్ కు చేరడమే.

**కడప బ్యూరో (ఖాజీపేట) ఉదయం ప్రతినిధి**



నేరచరిత్ర లేని సౌమ్యుడు, రాత్రనక,పగల నక ప్రజా సమస్యల కోసం తపించే పేదల పక్ష పాతి కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి చిన్న వయసులో ఆకాశమే హద్దుగా ఎదుగుతుంటె ఓర్వలేక ఎపిసిసీ చీప్ షర్మిలమ్మ పులివెందులకు అవినాష్ పేర ‘అవిగొడ్డలి’ అని పేరు పెట్టాలనడం తో ‘పిచ్చి పీక్’ కు. చేరిందని.... కూటమి ప్రభుత్వానికి క్లిష్ట సమస్యలు వచ్చినప్పుడు దానిని దారి మళ్ళించడంలో భాగంగా ‘వివేకా’ చనిపోయిన విషయశీ ‘వివేకా’ భావమరిది నర్రెడ్డి శివ ప్రకాష్ రెడ్డి చెప్పేంత వరకు తెలియని అవినాష్ ను దుర్మార్గుడుగా చిత్రీకరించేందుకు అవిగొడ్డలి అశీటూ షర్మిలమ్మ పడరాని పాట్లు పడుతూ, డ్రామాలాడుతోందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గం పరిశీలకుడు రెడ్యశీ వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని ఆయన స్వగృహంలో శనివారం ఉదయం రెడ్యశీ విలేకరులతో మాట్లాడుతూ వివేకా హత్య జరిగిన సమయంలో వివేకా రాసినట్లు ఉన్న లెటర్ దొరికితే వివేకా పి.ఏ. మూలి వెంకట కృష్ణా రెడ్డి పై ఒత్తిడి తెచ్చి లెటర్ లేకుండా ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించింది డా॥ నర్రెడ్డి సునీతమ్మ భర్త నర్రెడ్డి రాజ శేఖరెడ్డి కాదా? నేను చెప్పినట్లు చెప్పాలని వివేకా పి .ఏ మూలి వెంకటక్రిష్ణారెడ్డి పై డా॥ సునితమ్మ తీవ్ర వత్తిడి తెచ్చినప్పుడు మూలి వెంకట కృష్ణారెడ్డిఎదురుతిరిగితే... నర్రెడ్డి రాజ శేఖర్ రెడ్డి జోక్యంచేసుకుంటె నోరు మూసుకో మూలి వెంకట కృష్ణారెడ్డి మనం చెప్పినట్లు చెప్పక పోతే నీవు జైలు కెళ్ళడం ఖాయమని నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి తో డా॥సునీతమ్మ అన్నట్లు మూలి వెంకట క్రిష్ణారెడ్డి చెప్పడం వాస్తవం కాదా? అని ఆయన నూటిగా ప్రశ్నిస్తూ దమ్ము, దైర్యం ఉంటె షర్మిలమ్మ వీటికి సమాదానం చెప్పాలని ఆయన సవాల్ విసిరారు . వీటి పై షర్మిలమ్మ ఎందుకు నోరు మెదపడం లేదో? రాష్ట్ర ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ సోదరులు వైయస్ జగన్, వైయస్ అవినాష్ లను దుర్మార్గులుగా చిత్రీకరించేందుకు.. వైఎస్ఆర్సీపీని రౌడీ పార్టీగా ముద్రవేసేందుకు నరకడం... చంపడం.... నాశనం చేయడమే వైసిపీ సిద్ధాంతమని షర్మిలమ్మ గ్లోబల్స్ ప్రచారం చేయడం కూటమి తో ఆమె చేసుకున్న చీకటి ఒప్పందంలో భాగమేనని ఆయన ఆరోపించారు. వై.యస్. జగన్, వై.ఎస్ అవినాష్ ఏనాడైనా, ఎవరినైనా, వ్యక్తిగతంగా దూషించారా? పరుషంగా మాట్లాడారా? అసభ్య పదజాలంతో విమర్శించారా? సాక్షాలతో నిరూపించాలని ఆయన మరోసారి సవాల్ విసిరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లతో పాటు కూటమినేతలంతా ఒక్కటై వైయస్ జగన్ పై నీచంగా, సభ్య సమాజం తలవంచుకునేలా మాట్లాడినప్పుడు... ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలను అసభ్య పదజాలంతో నీచంగా మాట్లాడినప్పుడు షర్మిలమ్మ ఎందుకు నోరు మెదపలేదో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అయినదానికి, కాని దానికి, నిత్యం అబద్దాలు మాట్లాడితే షర్మిలమ్మ జీవితం ‘నాన్న పులిలా’తయారవుతుందని... అప్పుడు నీవు ఏమి చెప్పినా ప్రజలు నమ్మరు అన్న విషయం తెలుసుకుంటే మంచిదని ఆయన హితువు పలికారు.

# పిడుగురాళ్ల తెలుగుదేశం కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే కు నివాళులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 11 :**




పిడుగురాళ్ల పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కూటమి నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణ టిడిపి కన్వీనర్ పిల్లి చెన్నారావు మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే సమాజంలోని అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారు అన్నారు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారు అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు చేరవచ్చు అని అన్నారు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారు అని అన్నారు. పూలే తో పాటు ఆయన భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అన్నారు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు అని అన్నారు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను1848లో పూణేలో ప్రారంభించారు అని తెలిపారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు అని అన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఉన్నారు అని తెలిపారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే అని అన్నారు. పూలే ఆశయాలను తెలుగుదేశం పార్టీ ఆవిర్భవం నుంచి ముందుకు తీసుకెళ్తుంద అన్నారు. మహిళల విద్య, ఆర్థిక సాధికారిక, ఉద్యోగిత, సంక్షేమం తెలుగుదేశం ప్రభుత్వంలోని ప్రారంభించబడి నేటికీ కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ , బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్కూల్స్/కాలేజెస్ వద్దు ప్రభుత్వ కాలేజీలు మరియు లోకల్ ప్రైవేట్ కాలేజీ ముద్దు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు మొదలవకుండానే చాలాకార్పొరేట్ కళాశాలలు అడ్మిషన్ల కోసం ర్యాంకులుమాయాజాలంతో తల్లిదండ్రులను మాయ చేస్తూ ప్రవేశాలుజరుగుతున్నాయని ఈ కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల్నిచేర్పించొద్దని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకళాశాలలో ఏ అద్భుతాలు లేవు. వేలమంది విద్యార్థులు వాటిలోచదువుతుంటారు. ఏ వందో 200 మందికి ర్యాంకులు వస్తాయివాటిని చూపించి ప్రచారం మాధ్యమాల్లో ఊదరగొడతారు. మిగిలినవారు ఏమయ్యారో ఎవరికి కనిపించరు. అసలు ఎంతమందిఫెయిల్ అయ్యారో కూడా తెలియదు ఎక్కడెక్కడ చదువుతున్నవారిని వాళ్ళ లెక్కల్లో రాసుకుంటారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లోసరిగ్గా అర్థమయ్యేలా విద్యార్థులకు కేటాయించే ఉపాధ్యాయబోధన ఉండదు అని అభిప్రాయపడ్డారు.



విద్యార్థులపై మరింతఒత్తిడి తీసుకొచ్చే వారి మానసిక ఆనందాన్ని కొల్లగొట్టి కేవలం ఒకయంత్రంలా విద్యార్థిని మార్చి వాళ్ళ ర్యాంకుల బ్యానర్లు వస్తేచాలు అని చాలా కార్పొరేట్ విద్యాశక్తులు ప్రయత్నిస్తున్నాయి అనివిమర్శించారు. తల్లిదండ్రులను వివిధ రకాల ఫీజులు పేరుతోపీల్చి పిప్పి చేసి పీల్చేస్తుంటారు. అసలు ఇంటర్మీడియట్ పిల్లలుబాగా ఎదిగే కీలక వయస్సు కానీ అలాంటి వయస్సులో కూడావిద్య ఒత్తిడి తీసుకొచ్చి కార్పొరేట్ కళాశాలలో రాత్రింబగళ్లుచదివించి వారి భావోద్వేగాలు తో ఆడుకుంటారు తద్వారాచాలామంది కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులుఆత్మహత్యాయత్నానికి పాలు పడడం ఈ ఒత్తిడి కారణంగానే. మాట్లాడుతూ ప్రభుత్వ మరియు చిన్న ప్రైవేటు కాలేజీలో చదివిస్తేవిద్యార్థిపై మరింత ఏకాగ్రత ఉపాధ్యాయుడు చూపించగలడనితద్వారా ఉల్లాసమైనటువంటి విద్య విద్యార్థి పొందే జీవితంలో ఒక ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పిల్లలు స్వతంత్రంగా ఎదిగేలాచేస్తారు తక్కువ మంది పిల్లలు ఉన్నందువల్ల చదువులోవెనుకబడిన వాళ్ల మీద కూడా బాగా శ్రద్ధ పెడతారు అన్నిటికీమించి వీటిలో తీవ్రమైన ఒత్తిడి ఉండదు. ఆందోళన ఉండదు. పిల్లలు ఉల్లాసంగా ఉండడానికి బహుముఖ కార్యక్రమాలు కూడా ప్రోత్సహిస్తారు ఇది పిల్లల ఎదిగేలా చేస్తుంది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, కార్తీక్, మహేష్, సంతోష్ పాల్గొన్నారు

# సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 10 పడకల మత్తు పదార్థాల విముక్తి చికిత్స కేంద్రం

**ఎస్ఐ సియు మరియు డిసిసి: ప్రారంభించిన కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



యువతను వ్యసనాల బారి నుండి రక్షించి వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 10 పడకల మత్తు పదార్థాల విముక్తి చికిత్స కేంద్రం. డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ సెంటర్ డిసిసి ను శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.సమాజంలో ప్రస్తుతం పెరుగుతున్న మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు బానిసలైన యువతను ఆ వ్యసనం నుండి బయటపడేసి, వారి భవిష్యత్తును బంగారుమయంగా మార్చేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యసనపరులు తిరిగి సాధారణ జీవితం గడపడానికి అవసరమైన వైద్య చికిత్సతో పాటు, నిపుణులైన కౌన్సెలర్ల ద్వారా మానసిక స్థైర్యాన్ని కల్పించడం జరుగుతుందని తెలిపారు. చికిత్స పొందిన వ్యక్తులు తిరిగి సమాజంలో ఉత్పాదక శక్తిగా ఎదిగి, తమ కుటుంబాలకు అండగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత అధికారులు ఈ కేంద్రాల గురించి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆమె కోరారు. మత్తు రహిత జిల్లాగా సిద్దిపేటను తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సిపి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ హెచ్ఓడి శాంతి, హెచ్ఓడి సురేష్ బాబు, వైద్యులు, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పొన్నూరు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

**పొన్నూరు, ఉదయం న్యూస్, ఏప్రిల్ 11:**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పొన్నూరులో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నాయకులు మరియు కళాకారుడు అడపా వీర రాఘవయ్య అధ్యక్షత వహించారు. ఈ సభలో ఏఐటియుసి పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి ఆరేటి రామారావు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో కట్గున్ అనే గ్రామంలో హిందూ మాలి కులంలో జన్మించారని అన్నారు ఆనాడు కుల వ్యవస్థ భయంకరమైన పరిస్థితుల్లో ఉన్నందున సామాజిక సమానత్వం కోసం అంటరానితనం నిర్మూలన కోసం మహిలోదరణ కోసం కృషి చేశారు మరియు మహిలోద్ధరణ కోసం తన భార్య సావిత్రిబాయి పూలే కు విద్య నేర్పి సావిత్రిబాయి పూలే ద్వారా 1848 లో పూణేలో మహిళా పాఠశాలను ప్రారంభించారు అని అన్నారు. భారతదేశంలో స్త్రీకి చదువు అవసరం లేదు వంటింటి కుందేలుగా ఉండాలి అని పెత్తందారీ వర్గం అగ్రవర్ణాల వారు శాసించిన రోజుల్లో మొట్టమొదటి




మహిళా పాఠశాల ఏర్పాటు చేసిన ఘనుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి సామాజిక సమానత్వం కోసం పోరాటం నిర్వహించారని అన్నారు. వితంతువులకు ఒక ప్రత్యేక గృహాన్ని ఏర్పాటు చేశారని వితంతువులు కూడా సమాజంలో తోటి స్త్రీలతో పాటు స్వేచ్ఛ స్వతంత్రాలు ఉండాలని పోరాటం నిర్వహించారు. సమాజం కోసం నిరంతరం పనిచేసిన సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అన్ని ప్రదేశాలలో సామాజిక న్యాయం కోసం కుల నిర్మూలన కోసం మహిలో ధరల కోసం పోరాటం చేయడం వలన ఆయనకు మహాత్ముడు అనేటువంటి బిరుదుతో ఆయనను పిలిచేవారు. తనకు పిల్లలు లేనందున బ్రాహ్మణ వితంతు కుమారుడని పెంచుకున్నారని అన్నారు. మనదేశంలో ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి తన భార్యతో పాటు తను ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలు చేశారని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 1890 నవంబర్ 28న మరణించారని అన్నారు. మొదటిగా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి ఆరేటి రామారావు మరియు కళాకారుడు అడపా వీర్రాజు ట్రాలీ ఆటో యూనియన్ రవిబాబు, నాయకులు రామారావు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మిక్కిలి బాబురావు, రవిబాబు, వెంకటేశ్వరరావు, మోషే సుబ్బారావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ నీ సందర్శించిన: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



హరీష్ రావు మాట్లాడుతూ పొద్దు తిరుగుడు మొక్కజొన్న ధాన్యం ను నాలుగు రోజుల నుండి కొనుగోలు చేయడం లేదని హరీష్ రావు కి తమ గోడును ఆవేదన ను వెళ్లబుచ్చిన రైతులు.

అధికారులతో ఫోన్ లో మాట్లాడి అగ్రహం వ్యక్తం చేసిన హరీష్ రావు.వెంటనే మార్కెట్ యార్డ్ నీ సందర్శించి సమస్య పరిష్కరించాలని ఆదేశించిన హరీష్ రావు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు.

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతుల ఇబ్బంది పడుతున్నారురైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు పంట కొనుగోలులో నిరక్ష్యం చేస్తుంది.నారాయణ కేడ్, ఆదిలాబాద్,నిజామాబాద్ కేంద్రాల్లో జొన్న కొనుగోలు సెంటర్ లు ప్రారంభం చేయలేదు, వెంటనే కొనుగోలు సెంటర్ లు ప్రారంభం చేసి మద్దతు ధర ఇవ్వాలిమార్కెట్ యార్డ్ లను అధికారులు సందర్శించాలి

చాలా చోట్ల కొనుగోలు సెంటర్ లు ప్రారంభం చేయక తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు.

రేవంత్ రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదురేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం.పలు జిల్లాల లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలిరైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలి పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు.బీసీ డిక్లరేషన్ పేరిట రేవంత్ రెడ్డి బీసీ లను మోసం చేశారుకేసీఆర్ అన్ని కుల వృత్తులను ప్రోత్సహించారు.బీసీ లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం దగా చేసింది బీసీ విద్యార్థుల పీజూ రియాంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం... పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

**ఉదయం న్యూస్ పాడేరు అల్లూరి జిల్లా న్యూస్**

అధికారుల నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలితీసుకునే వరకు వేచి చూస్తారా? ప్రజల భయాందోళనలు మీకు వినపడవా? అంటూ కిండింగి గ్రామస్తులు విద్యుత్ శాఖ తీరుపై నిప్పులు చెరుగుతున్నారు.గ్రామంలోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో, మృత్యువులా పొంచి ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎప్పుడు ఎవరిని కబళిస్తుందోనని స్థానికులు వణికిపోతున్నారు.

గ్రామంలోని సచివాలయం, డి.ఆర్ డిపో వంటి కీలక కార్యాలయాలకు వెళ్లే దారిలోనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. మరి ముఖ్యంగా పాఠశాల చదువు నిమిత్తం అదే మార్గంన విద్యార్థిని, విద్యార్థులు నిత్యం వందలాది మంది ప్రజలు, ముఖ్యంగా చిన్న పిల్లలు ఈ దారి గుండానే వెళ్లాల్సి ఉంటుంది. రోడ్డుకు ఆనుకొని, ఇళ్లకు అతి సమీపంలో ఉండటంతో అడుగు తీసి అడుగు వేయాలంటేనే జనం జంకుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు మొద్దునిద్ర వీడి ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించాలని, అలాగే విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, వినతి పత్రాలు ఇచ్చినా విద్యుత్ శాఖ అధికారులు మాత్రం 'మాకు సంబంధం లేదు' అన్నట్లుగా వ్యవహరిస్తుండటం గమనార్హం."ఏ క్షణంలో వైర్లు తెగిపడతాయో.. ఏ నిమిషంలో షార్ట్ సర్క్యూట్ అవుతుందో తెలియక బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నాం" అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు ఆడుకుంటూ అటువైపు వెళ్తే



వారి పరిస్థితి ఏమిటని తల్లడిల్లిపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు? అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను జనసంచారం లేని చోటికి తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యాన్ని వీడి పరుగులు పెట్టకపోతే, గ్రామస్తులంతా కలిసి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి:కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్. డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు.

ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారన్నారు. సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజుల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని.. బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ. 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి.. బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు.

# భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే...

**ఆయన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి సమాజాభివృద్ధికి కృషి చేయాలి...**

**రావులపాలెంలో మహాత్మా జ్యోతిరావు పూలే భవన్ నిర్మాణం సాకారం చేసుకుందాం...**

**పూలే ద్వి శతాబ్ది జయంతి వేడుకల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**

ఆధునిక భారతదేశంలోని సంఘసంస్కర్తల్లో అగ్రగణ్యులు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. రావులపాలెం క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల్లో ఆయన ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. మహాత్మా గాంధీ కంటే ముందే సమాజంలో సంస్కరణల కోసం, అంటరానితనం నివారణ కోసం, సామాజిక న్యాయం కోసం, రాజకీయ అధికారం కోసం,కుల, మత, లింగ మొదలైన సామాజిక వివక్షతలపై, రైతాంగ సమస్యలపై పోరాడిన యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే అనేకమంది సంఘసంస్కర్తలు ఈ సమాజ ఉద్ధరణకు ముందుకు వచ్చారన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే ఆనాడే బాలికల పాఠశాలను ప్రారంభించి తొలి ఉపాధ్యాయురాలిగా సమాజానికి సేవ చేశారన్నారు. సమాజంలో ఉన్న వివక్షత తొలగించి, విద్యా వ్యాప్తి కోసం ఆ మహనీయులు చేసిన పోరాటం అనన్య సామాన్యమన్నారు. నేడు ఈ సమాజం ఇంత ముందడుగు వేసిందంటే ఆ మహానుభావుల యొక్క ఆశయాలు, త్యాగాలు, కృషి కారణమన్నారు.

ఏప్రిల్ నెలలో 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే, 14వ తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్, 5వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల జయంతులు ఉండటం, మహనీయులు అంతా ఒక నెలలోనే జన్మించడం జరిగిందన్నారు.పూలే తన ఆరోగ్యం సహకరించకపోయినా, సంకల్పంతో, పట్టుదలతో రైతు సమస్యలపై గులాంగిరీ వంటి పుస్తకాలు రచించారని కొనియాడారు. మహిళలు విద్యావంతులు కావాలని, విజ్ఞానంతోటే సమాజం బాగుపడుతుందని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు సామాజిక చైతన్యాన్ని అందించి, విజ్ఞానాన్ని పంచినటువంటి గొప్ప మహనీయమైన వ్యక్తి జ్యోతి రావు పూలే అని ప్రశంసించారు. తొలిసారిగా డిఎస్ఎస్ స్వామి కాకినాడలో జ్యోతిబాపూలే గొప్పదనం పై సదస్సు ఏర్పాటు చేస్తే అప్పుడు దివంగత బాలయోగి, తాను వెళ్లి ఆ సదస్సులో పాల్గొనడం ద్వారా ఆ మహనీయుని యొక్క గొప్పతనం తెలుసుకున్నామన్నారు. తదుపరి చిరంజీవి ప్రజారాజ్యం స్థాపించినప్పుడు జ్యోతిబా పూలే గురించి విస్తృతంగా ప్రచారం చేశారన్నారు.

# ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

**మహాత్మ జ్యోతిరావు పూలే గారి 199 వ జయంతి వేడుక నిర్వహణ**

**కడప బ్యూరో (పొద్దుటూరు) ఉదయం ప్రతినిధి**



స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలో ని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గారి విగ్రహానికి ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కమిటీ మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలమాలవేసి ఆయన జయంతిని పురస్కరించుకొని ఆయన గొప్పతనాన్ని కొనియాడడం జరిగింది ఈ సందర్భంగా దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి ఎల్లయ్య మాదిగ గారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గారు మహిళల విద్య కోసం అహర్నిశలు కృషి చేశారని మహిళల చైతన్యం కోసం వారి ఎదుగుదల కోసం సమాజంలో మహిళలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఎన్నో ఉద్యమాలు ప్రజా పోరాటాలు చేసి వారి అభివృద్ధి చదువుతూనే ముడిపడి ఉందని గ్రహించి తన భార్య అయిన సావిత్రిబాయి పూలే తో కూడా విద్యను మహిళలకు నేర్పిన ఘనత వారి కుటుంబానికి దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు అలాగే ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి మాట్లాడుతూ అంటరానితనాన్ని అస్పృశ్యతను వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప ఘనత జ్యోతిరావు పూలే గారికే దక్కుతుందని ముఖ్యంగా స్త్రీ విద్య కోసం కృషి చేసిన ఘనత ఆయనకే చెందుతుందని దళితుల వెనుకబడిన తరగతుల కులాల వారి ఆరాధ్య దైవంగా ఈరోజు ఆయన సేవలను కొనియాడడం జరుగుతుందని తెలిపారు ఇలా ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన గొప్పతనాన్ని ఆయన భారతదేశం కోసం చేసిన సేవలను కొనియాడుతూ ఆయన జయంతిని స్మరించుకోవడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల మహాసేన రాష్ట్ర అధ్యక్షుడు గూడెం చెరువు సంపత్ సోషలిస్టు యూత్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు అశోక్ బహుజన సమాజ్ వాది పార్టీ ప్రొద్దుటూరు నియోజవర్గ ఇన్చార్జ్ యామవరం కిరణ్ ఎంఆర్పిఎస్ ఉరుసు పాటి బ్రహ్మయ్య వర్గం రాయలసీమ అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ ముల్లపాకు ప్రతాపరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## గుడిపాడులో కాశీవిశ్వేశ్వర విగ్రహల గ్రామోత్సవం

**కడప బ్యూరో (దువ్వూరు) ఉదయం ప్రతినిధి**



దువ్వూరు మండలం, గుడిపాడు గ్రామం శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి సన్నిధియందు గల శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి, గణపతి నందీశ్వర, శ్రీ వీరభద్ర స్వామి నవగ్రహ పునః ప్రతిష్ఠా మహోత్సవములు గత మూడు రోజుల నుంచి జరుగుతున్నాయి. శనివారము కాశీ విశ్వేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యం స్వామి గణపతి, నందీశ్వర స్వామి, నవగ్రహా లను గ్రామంలో ఊరేగింపు చేశారు. గ్రామంలోని అన్ని వీధులలో స్వామివారిని ఊరేగించారు. నేడు ఆదివారం విగ్రహాలను ప్రతిష్ట జరుగుతుందని నిర్వాహకులు యెలిశెట్టి శేషయ్య , యెలిశెట్టి బాలనాగయ్యలు తెలిపారు. నేడు ప్రతిష్ట కార్యక్రమంలో గుడిపాడు గ్రామాలతో పాటు ఉచితపక్కల గ్రామస్తులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు

## జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళు లర్పించిన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన మహానుభావుడు, సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్ఫూర్తిప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బద్వేలు టౌన్ సిద్ధవటం రోడ్డులోని పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమాన హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. సమాజంలో కుల వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని నెలకొల్పడంలో ఆయన చేసిన సేవలు అపారమని తెలిపారు. అలాగే, తన సహచరిణి సావిత్రీబాయి పూలే తో కలిసి 1848లో బాలికల కోసం దేశంలోనే తొలి పాఠశాలను స్థాపించి మహిళా సాధికారతకు బాటలు వేసారని కొనియాడారు. మహాత్మా పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్,ఓబుల రెడ్డి రమణ రెడ్డి,బద్వేలు మున్సిపాలిటీ టిడిపి మాజీ అధ్యక్షుడు కొంకుల రాంబాబు,కడప జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు జహంగీర్ భాష,మాచుపల్లి కృష్ణారెడ్డి,ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకట సుబ్బయ్య,బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి,బిజీవేముల రమణారెడ్డి,బోవిళ్ళ నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి , చిన్నప్పు రెడ్డి, పఠాన్ మౌలాలి,రసూల్,పాటూరు నరసింహ రెడ్డి,సిమెంట్ షరీఫ్,భాస్కర్ నాయుడు,నరసింహ రెడ్డి, గంగిపోగు నరసింహులు,ఉపత్తి సుబ్బా రెడ్డి,గురుప్రసాద్ రెడ్డి,గంగాధర్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,బ్రహ్మదండ శ్రీనివాసులు, కోటపాటి పెంచలయ్య,అందురు వెంకట సుబ్బా రెడ్డి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూలే ఆశయాలను కొనసాగిద్దాం..క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అద్వకేట్ బుచ్చన్న .

**ఉదయం న్యూస్ వనపర్తి.**





సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యారంగ అభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని . శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని జ్యోతిరావు పూలేకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అద్వకేట్ బుచ్చన్న మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించి, మహిళా విద్య కోసం తొలి అడుగు వేసిన గొప్ప సంస్కర్త పూలే అని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో క్యాంపు ఆఫీస్ సభ్యులు నాయకులు తదుపరులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.

# 19వ తేదీన జరిగే సమావేశానికి కరస్పాండెంట్లు హాజరవ్వాలి

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



కరస్పాండెంట్ సోదరులందరికీ నమస్కారములతో తెలియజేయునది ఏమంటే ఏప్రిల్ 19వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కడప రికగ్నైజ్డ్ అనైడెడ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ కడప నగరంలోని చెమ్ము మియాపేట రాయచోటి రోడ్డు లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద పార్కు ఎదురుగా ఉన్న ఎస్వీ కన్వెన్షన్ హాల్ నందు జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినదని కడప రికగ్నైజ్డ్ అనైడేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్, పవన్ స్కూల్ అధినేత లెక్కల జోగిరామిరెడ్డి తెలిపారు. ఈ సమావేశం సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం నందు ప్రైవేట్ పాఠశాలల అధినేతలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూలంకషంగా చర్చించడం జరుగుతుందని అంతేకాకుండా కరెస్పాండెంట్లు ఎదుర్కొంటున్న సమస్యల గురించి కూడా చర్చించడం జరుగుతుందని జోగిరాం రెడ్డి పేర్కొన్నారు. 19వ తేదీన జరిగే సమావేశానికి జిల్లా నలుమూలల నుండి ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ సభ్యులందరూ ఎన్ని సమస్యలు ఉన్నా వాటిని పక్కనపెట్టి తప్పక హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా

"కృస్మా " అంటే "కడప రికగ్నైజ్డ్ అన్- ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ "అనేది " కృస్మా" యొక్క పూర్తి విస్తరణ

2002వ సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలలు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు నాతోపాటు పదిమంది సీనియర్ కరస్పాండెంట్స్ మిత్రులతో కలిసి అప్పటి ఉమ్మడి జిల్లా అంతా పర్యటించి సమస్యలు తెలుసుకొని దాదాపు 250 మంది కరస్పాండెంట్లతో కడప పట్టణంలో ఒక గొప్ప మీటింగ్ ఏర్పాటు చేసి కరస్పాండెంట్లకు అండగా "ఎవరు ఉన్నారని" ప్రశ్నిస్తే " కృస్మా" కస్పాండెంట్ సోదరులకు అండ అనే విధంగా "కృస్మా" ను ఏర్పాటు చేయడం జరిగింది .

మన సంఘం ఏర్పాటు చేసినప్పటి నుండి( అప్పటివరకు వున్న ఒక సంఘము ఏరోజు కరస్పాండెంట్ల స్థితిగతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు) కరస్పాండెంట్ల పక్షాన నిలబడి ఎన్నో సమస్యలను పరిష్కరించడం జరిగింది .

" కృస్మా " ఎప్పుడూ, ఎన్నడూ, ఎవరికి భయపడలేదు, భయపడదు కూడా. సమస్యలపై వెనుకడుగు వేయలేదు. సమస్యలపై అధికారులతో "లాలూచీ "పడకుండా నిత్యము కరస్పాండెంట్ల కొరకు పోరాటం చేస్తూ వచ్చింది . దీని మూలంగా "కృస్మా" యొక్క వాయిస్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తీసుకొని పోవడమే కాక రాష్ట్రస్థాయిలో " ఏ పీ ప్రైవేట్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ " ని ఏర్పాటు చేయడంలో "కృస్మా" కీలకపాత్ర పోషించిందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

2002 నుండి 2015 వరకు ఎంతో బలీయమైన శక్తిగా ఉన్న" కృస్మా" ను కొందరు స్వార్ధపరులు పదవీ వ్యామోహంతో దీనిని బలహీనపరచడానికి ప్రయత్నం చేయడం వల్ల సంఖ్యపరంగా కొంత బలహీనపడిన "కృస్మా" యొక్క వాయిస్ ను ఎప్పటికప్పుడు పెంచుతూనే వచ్చింది.

మొదటినుండి "కృస్మా" కు పిల్లర్స్ గా ఉండే అతిరథ కరస్పాండెంట్స్ అంతా మొక్కవోని ధైర్యంతో పనిచేస్తూ ఉండడంతో తర్వాత ఎన్ని అసోసియేషన్లు వచ్చినా కూడా "కృస్మా" ఒక్కటే కరస్పాండెంట్ల "వాయిస్" గా నిలబడి సమస్యలను సాధిస్తూ వస్తుంది .

ఇప్పటికీ ఎప్పటికీ సమస్యలను సాధించేది "కృస్మా" ఒక్కటే అని రాష్ట్రవ్యాప్తంగా నిరూపితమైనదని తెలియజేయడానికి సంతసిస్తూ.....

నమస్కారములతో మీ

లెక్కల జోగిరామిరెడ్డి తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ కృస్మా ప్రధాన కార్యదర్శి గుర్రం పుల్లపునాయుడు, ట్రెజరర్ రామాంజనేయరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎలిచెర్ల వెంకటరమణారెడ్డి, బ్లూ బెల్స్ రమణారెడ్డి, రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వానరముల దాహం తీర్చేందుకు ట్యాంకర్ తో నీటి సరఫరా



**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

వానరంల (కోతులు)దాహం తీరుస్తున్న బ్రహ్మంగారి మఠంన కు చెందిన భూమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (పురుగుల మందులశీను) తన ట్యాంకర్ ట్రాక్టర్ తో సింగరాయ స్వామి నుండి కనుమ వరకు తొట్లలో నీరు నింపి తన దాతృత్యాన్ని చాటుకున్నారు

## విద్యుత్ షాక్ కు గురైవ్యక్తి మృతి.



**ఉదయం ప్రతినిధి సి. బెలగల్ ఏప్రిల్ 11**

విద్యుత్ షాక్ కు గురై వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని చింతమాను పల్లె గ్రామానికి చెందిన చాకలి గోపాల్ 37సం, రోజువారి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రోజువారి పనుల నిమిత్తం శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో గ్రామ శివారులోని పొలం లో మొక్కజొన్న మేత ను ట్రాక్టర్లో లోడింగ్ చేసుకొని తమ గ్రామానికి తిరిగి వస్తుండగా పొలాలలోని విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్ కు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. దీనిని గమనించిన తోటి కూలీలు ప్రథమ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి లోపే మృతి చెందాడు. మృతునికి భార్య ఉరుకు శీ దమ్మ , ఒక కుమారుడు సంతానం.

## పునరావాస గ్రామాలకు వసతులు కల్పించాలి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

బ్రహ్మం సాగర్ ముంపు గ్రామాల ప్రజలు ఏర్పాటు చేసుకున్న పునరావాస గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చంద్ర ఓబులరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడుతూ ఎనిమిది మండలాల ప్రజలకు సాగు త్రాగునీటి అవసరాల కోసం

సర్వం వదులుకొని మరో ప్రాంతంలో పునరావాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నారు. పునరావస గ్రామాలలో డ్రైనేజీ, సిసి రోడ్లు, దేవాలయాల నిర్మాణాలు, పునరావస గ్రామాలకు వెళ్లేందుకు తారు రోడ్ల నిర్మాణాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉన్న నిధులను వెంటనే ఖర్చు చేయాలన్నారు. పునరావాస గ్రామాలు ఏర్పరచుకొని ఏళ్లు గడుస్తున్న వారికి మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు అలసత్వం చేయరాదన్నారు. ఆనాడు ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అర్హత లేని వారికి వ్యవసాయ చేయటానికి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూపంపిణీ చేయాలన్నారు . బ్రహ్మం సాగర్ పునరావాస గ్రామాలకు వసతుల కల్పన కోసం ప్రభుత్వం కేటాయించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ నిధులతో అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు.

## అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహాత్మజ్యోతి రావ్ పూలే.మహిళా విద్యకు మార్గదర్శులు పూలే.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



సామాజిక విప్లవానికి పునాదులు వేసిన ఉద్యమకారుడు,విద్యావేత్త,సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే ని జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ కొనియాడారు. అసమానతలు లేని సమాజం కావాలని అందరికీ విద్యవల్లనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయుడు పూలే అని వారు పునరుద్ఘాటించారు. దేశంలోనే మహిళలకు విద్య ద్వారా కుటుంబం,దేశంలో సంస్కరణలు వస్తాయని తన సతీమణికి విద్యా నేర్పి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దిన గొప్ప మేధావి పూలే అని గట్టు యాదవ్,అశోక్ అన్నారు. నేటి యువత మహాత్మజ్యోతి రావ్ పూలే ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మజ్యోతి రావ్ పూలే కి నివాళులు అర్పించిన వారిలో కౌన్సిలర్.శ్రీకర్ గౌడ్ గంధం.పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,నాగన్న యాదవ్,నీలస్వామి,వెంకట్ సాగర్,సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్, సునిల్ వాల్మీకి,శిరీష రమేష్ గౌడ్, స్టార్.రహీమ్,చిట్యాల.రాము,ఏ. కె.పాషా, కొల్లాపూర్.రాము,రాజానగరం.సత్యం,కరుణాకర్,లక్మన్, శివ ప్రసాద్ గౌడ్,కె.రాజు,కె.తరుణ్,కె.అరుణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో నిత్య అన్నదాన కార్యక్రమం .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



గద్వాల తిరుపతిగా విరజల్లుతున్నటువంటి శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో గద్వాల ప్రభుత్వ వైద్యశాలలో గత మూడు సంవత్సరాల నుంచి నిర్విరమముగా ప్రతిరోజు మధ్యాహ్నం రెండు వందల మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈరోజు అన్న ప్రసాదం సమర్పించినటువంటి దాతలు

కీర్తిశేషులు గాంజ రామలింగప్ప వర్ధంతి సందర్భంగా జ్ఞాపకార్థం వారి భార్య మహేశ్వరమ్మ కుమారులు గాంజ సాయికుమార్, గాంజ వినయ్ కోడలుగాంజ శిల్ప శ్రీమతి డి దీపిక పుట్టినరోజు సందర్భంగా తల్లి విజయలక్ష్మి నిశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తండ్రి సోమశేఖర్ రెడ్డి

ఎం శోభారాణి జయంతి సందర్భంగా వారి భర్త ఈ కిషోర్ గౌడ్ వీరందరి సహాయ సహకారాలతో గద్వాల పట్టణ ప్రభుత్వ వైద్యశాల నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి దాతలు మరెందరో సహాయ సహకారాలు అందించాలని అ ట్రస్టు సభ్యులు కోరారు.

మరిడి శ్రీకాంత్ ట్రస్ట్ చైర్మన్ డి బాలరాజ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు..... వివేకం లేనివాడు పురోగతిని కోల్పోతాడు.....




**ఉదయం న్యూస్ వనపర్తి**

అని చాటి చెప్పిన బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి... సామాజిక తత్వవేత్త, నవయుగ వైతాళికుడు. 200 సంవత్సరాల క్రితం చదువుతోనే సమాజం మారుతుందని చాటి చెప్పిన సమతా మూర్తి జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా. హైదరాబాదులోని మీడియా సెంటర్లో ఘనంగా నివాళులు అర్పించిన రాష్ట్ర బీసీ సంఘాలు.బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సంఘం సూర్యరావు అధ్యక్షతన మాజీ డిజిపి పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్ విశిష్ట అతిథిగా హాజరై.. మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలు ఒక్కటై మహాత్మ జ్యోతిరావు అడుగుజాడల్లో నడవాలని, ఆయన సూచించిన సమ సమాజాభివృద్ధికి పాటుపడాలని రాబోవు కాలంలో బలహీన వర్గాలు పాలన పగ్గాలు చేతబట్టాలని దాని కోసమే బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ పెద్దలంతా పాల్గొన్న ఈ జయంతి వేడుకల్లో రాష్ట్ర నాయకులు విజయకుమార్, సూర్యనారాయణ, విజయ్ కుమార్ చంద్రశేఖర్, శివరాజు, తరుణ్, డి బాబురావు, డాక్టర్ కవిత యాదవ్, తదితరులు పాల్గొని పెద్ద ఎత్తున ఘన నివాళి అర్పించారు.

## సిరాలదొడ్డి గ్రామంలోని చెరువును ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు సందర్శించిరు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు మండలంలో సిరాలదొడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 4 దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదట 10 రోజుల్లో పనుల గుర్తింపు, అనంతరం నిధుల మంజూరు, తరువాత 70 రోజుల్లో పనుల అమలు, చివరగా 5 రోజులు రిపోర్టింగ్ మరియు డాక్యుమెంటేషన్ జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు జరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.అలాగే ఎర్రకోట గ్రామం సమీపంలోని ఎల్ఎల్సీ కాలువను శుభ్రపరచాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, నీటి సంఘాల ప్రతినిధులు, ఎల్ఎల్సీ ఏఈ, సంబంధిత శాఖల సిబ్బంది, మండల కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనుగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**రాయచోటి, ఏప్రిల్ 11: (ఉదయం ప్రతినిధి )**



అనుగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే నని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం అన్నమయ్య జిల్లా రాయచోటి లోని జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాసాపేటలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడు, మహిళా విద్యాదాత, అణగారిన వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు పూలే..లిహాజరైన మున్సిపల్ అధికారులు,టిడిపి ప్రజాప్రతినిధుల,టిడిపినాయకులు,కార్యకర్తలు,అభిమాను లు,కుల సంఘాల నాయకులు..శనివారం రోజు ఉదయం రాయచోటిలో జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని రాయచోటి-కడప జాతీయ రహదారి మాసాపేట బ్రిడ్జి వద్ద ఉన్నటువంటి జ్యోతి రావు పూలే విగ్రహానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు యువనాయకులు మౌర్యా రెడ్డి లు పూలమాల వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్,నెహ్రూ,జ్యోతి రావు పూలే వారి యొక్క ఆశయాలు స్ఫూర్తితో భారత దేశం ముందుకు వెళు తుందన్నారు.ప్రముఖ భారతీయ సంఘ సంస్కర్త, కుల వ్యతిరేక ఉద్యమకారుడు, మహిళా విద్యాదాత అయిన పూలే, అణగారిన వర్గాల సమానత్వం కోసం కృషి చేసిన మహనీయుడు అని ఆయన కొనియాడారు.మహారాష్ట్రలో 1827లో జన్మించిన ఆయన, సావిత్రీబాయి పూలేతో కలిసి 1848లో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించినట్లు ఆయన పేర్కొన్నారు.మహాత్మా పూలే సామాజిక సమానత్వం కోసం చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతిని భారతదేశంలో,ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.బీసీల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంస్కరణలు అమలు చేస్తుందనీ అన్నారు.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుకొంటున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివరించారు..అన్నమయ్య జిల్లాలో అమలు చేసిన 'జలధార' ప్రాజెక్టు దేశానికే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.శనివారం చిన్నమండెం మండలంలో జరిగిన సూర్య ఘర్ ఉచిత సౌర విద్యుత్ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమారులు పాల్గొన్నారు. జలధార ప్రాజెక్టు విజయవంతంలో విశేష కృషి చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను మంత్రివర్యులు ఘనంగా సన్మానించారు.

## పిడుగురాళ్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 11 :**




పిడుగురాళ్ల పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద పూలే 199వ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మరియు అంబేద్కర్ ప్రచార సేవా సమితి ఆధ్వర్యంలో విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళికి అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటిశీచారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వర్ల అగస్టీన్, డేగల అబ్రహం లు మాట్లాడుతూ, పూలే భారత దేశంలోని పోరాటాలకు పునాది వేశారని, ఆయన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి బహుజనులకు ఎన్నో స్కూల్స్ కట్టించి విద్యా వ్యాప్తి చేశారని, పురోహితుడు లేని వివాహాలు జరిపించారననీ, ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన పోరాట యోధుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు మశీదా మోహన్, రామా ఇశ్రాయేలు, సంద్రపాటి నాగేశ్వరరావు, కొమ్ము మరియదాసు, డేగల యోహాన్, ఎస్.కె నాగుల్ మీరా, మందా ఏసోబు, మురికిపూడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి రాకతో కారు గేరు మారేనా?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



గ్రాండ్ ఓల్డ్ పార్టీ కాంగ్రెస్ తో తన నలభై ఏళ్ల బంధాన్ని తెంచుకుని మరీ బీఆర్ఎస్ గూటికి చేరువవుతున్నారు. తెలంగాణ సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. అందులో భాగంగా శుక్రవారం ఆయన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ దృశ్యాలను చూసిన వారంతా..జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ దశ మారుతుందా? అన్న దిశగా విశ్లేషిస్తున్నారు.
ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుతం కొత్త జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న జగిత్యాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జీవన్ రెడ్డి పేరుకు సీనియర్ మోస్ట్ నేత కిందే లెక్క. కాంగ్రెస్ పార్టీ ఆయనకు ఏకంగా 14 బీఫారాలను అందించింది. అయితే ఆయన 14 సార్లు విజయం సాధించలేదు. కేవలం ఆరు సార్లు మాత్రమే గెలిచారు. మిగిలిన పర్యాయాల్లో ఆయన ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లోనూ ఆయన కొత్తగా వచ్చిన సంజయ్ కుమార్ చేతిలో ఓడిపోయారు.నాడు జీవన్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేయగా,బీఆర్ఎస్ తరపున పోటీ చేసిన సంజయ్ చేతిలో ఓడిపోయారు.
అంటే,మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించిన సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ అక్కున చేర్చుకుంటే..ఓడిన జీవన్ రెడ్డికి బీఆర్ఎస్ ఆశ్రయంగా మారుతోంది.ఇక జీవన్ రెడ్డి బలగం విషయానికి వస్తే తన నియోజకవర్గంలో తనను తాను గెలిపించుకునే పరిస్థితి లేని జీవన్ రెడ్డి రాకతో బీఆర్ఎస్ ఏం లబ్ధి పొందుతుందని చాలా మంది విశ్లేషిస్తున్నారు. అంతేకాకుండా కావడానికి సీనియర్ నేతే అయినా జీవన్ రెడ్డి ఇప్పటి కొత్త తరం నేతలతో పోటీ పడే సత్తా లేదన్న రీతిలోనూ ఆసక్తికర విశ్లేషణలు సాగుతున్నాయి.
దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవన్ రెడ్డికి అత్యధిక ప్రాధాన్యం దక్కింది. వైఎస్ కు ఉన్న అత్యంత సన్నిహితుల జాబితాలో జీవన్ రెడ్డి కూడా ఒకరని చెప్పాలి. అప్పటిదాకా ఉమ్మడి ఏపీ మొత్తానికి కూడా పెద్దగా తెలియని జీవన్ రెడ్డి, వైఎస్ పుణ్యమా అని రాష్ట్రస్థాయి నేతగా ఎదిగారు.
వైఎస్ కేబినెట్ లో సత్తా కలిగిన మంత్రిగా పేరు సంపాదించుకున్నారు. ఇక తన నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం పోరాటంలో ఎంతదాకా అయినా వెళ్లే జీవన్ రెడ్డి వైఖరి అందరినీ ఆకట్టుకుందనే చెప్పాలి. వెరసి జీవన్ రెడ్డి క్లీన్ ఇమేజీ బీఆర్ఎస్ కు ఓ మోస్తరుగా ఉపయోగపడవచ్చన్న విశ్లేషణలు సాగుతున్నాయి.

## వడదెబ్బ తగలకుండా గర్భవతులు జాగ్రత్తలు పాటించాలి : వైద్యాధికారి డాక్టర్ కె. కల్పన

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**



పత్తికొండ పట్టణ మరియు గ్రామాల్లో వేసవి ఎండల నేపథ్యంలో గర్భవతులు వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ కె.కల్పన తెలిపారు. పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ కె.కల్పన మాట్లాడుతూ చలి కాలం పోయి,వేసవి వచ్చేస్తున్నది. దీంతోపాటు సీజనల్ వ్యాధులు కూడా దరి చేరే ప్రమాదం ఉందని జ్వరం, జలుబు, అతిసారం, నీళ్ల వీరేచనాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయ్ అంటున్నారు. ఈ సీజన్లో వచ్చే ఆటల(చికెన్ పాక్స్), కామెర్లు వచ్చే ఆసారం ఉందని. గవద బిళ్లలు, టైఫాయిడ్, పొంగు కూడా వ్యాపించే అవకాశం ఉందనిఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటికెళ్లేముందు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఆరు బయట పనిచేసే వారు సూర్యరశ్మి కాపాడుకునేలా జాగ్రత్త పడాలని, తరుచూ నీళ్లు తాగాలని,ఎకువగా నిమ్మరసం,కొబ్బరి నీళ్లు లాంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని అంటున్నారు. తెలుపు రంగు,లేత రంగులు పలుచని కాటన్ వస్త్రాలు ధరించాలని, తలకు వేడి తగలకుండా టోపీ పెట్టుకోవాలని,ఓఆర్ఎస్ ద్రావణం తాగితే వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు అంటున్నారు. చంటిపిల్లలు, గర్భిణులు,వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు వడగాల్పులకు గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని .వడదెబ్బకు గురైన వారిని ప్రాథమిక చికిత్స అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలని,నీరు ఎంత ఎకువ తీసుకుంటే అంత మంచిది కాదని, ఎండలో ఎకువగా తిరిగితే డయేరియా రావొచ్చని,చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని, రానున్న రోజుల్లో వృద్ధులు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు.




ఆర్ఆర్ హెల్త్ సేవ ఫౌండేషన్ సేవలను ప్రశంసించిన లైఫ్ బ్రిడ్జ్ హోమ్ కేర్ హెల్త్ సెంటర్ చైర్మన్ డాక్టర్ పంటగాని లక్ష్మణ్...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ రామయ్య హాస్పిటల్ నందు శనివారం రోజు నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది హైదరాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక వైద్యులు పంట గాని లక్ష్మణ్ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ పంటగాని లక్ష్మణ్ మాట్లాడుతూ వైద్యరంగం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో కూడా ఆర్ఆర్ హెల్త్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఉచితంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్న ఆర్ఆర్ హెల్త్ సేవా ఫౌండేషన్ నిర్వాహకులు యోగ నరసింహకు మరియు వారి బృందానికి ఆయన ప్రత్యేకంగా అభినందించారు . అలాగే ఆళ్లగడ్డ తాలూకా గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో కూడా ఆర్ఆర్ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేశారని ఈ కార్యక్రమానికి తనను కూడా ఆహ్వానించడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. డాక్టర్ రామయ్య పేరును నిలబెట్టేలా వారి మనవళ్ళు యోగా నరసింహ సోదరులతో కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయడం సంతోషంగా ఉందన్నారు.

## ప్రేమోన్మాది చేతిలో హత్యకు గురైన కీర్తన కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ , కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా ఖాజీపేట పట్టణ అగ్రహారంలో ప్రేమోన్మాది చేతిలో కిరాతకంగా హత్యకు గురైన కీర్తన మృతదేహానికి రిమ్స్ ఆసుపత్రిలో నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, భరోసా ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున అండగా ఉంటామని, నిందితుడికి కఠిన శిక్షపడేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## మహిళ వికలాంగురాలను బ్రోకర్ అని తిట్టిన 'ఎస్ఐ'?

**శింగనమల నియోజకవర్గం, తరిమేల, ఉదయం న్యూస్**




వికలాంగురాలపై బూతులు వర్షం, నువ్వు ఒక బ్రోకర్ అంటు మహిళా వికలాంగురాలు పై అసభ్య పదజాలం.ఓ సివిల్ గొడవ కేసులో వికలాంగుల పై బూతులు తిడుతున్నారు అంటు కన్నీరు పెడుతున్న మహిళా..న్యాయం కోసం ఎస్పీ గారి దగ్గరకు వెళ్లినందుకు కక్ష కట్టిన ఎస్ఐ?ఎస్పీ నా ప్రాణాలకు ముప్పు ఉంది రక్షించండి సార్.మహిళను, అందులోనూ వికలాంగురాలను, ఈ విధంగా మాట్లాడితే నేను ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు అంటు కన్నీరు పెడుతున్న మహిళా.ఆమెనే ఏకంగా చంపడానికి వంట గ్యాస్ సిలిండర్ లీక్ చేసి చంపేయాలని స్కెచ్..?అదే వికలాంగురాలపై బైండోవర్ కేసు నమోదు చేసి ఇష్టానుసారంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ఆ 'ఎస్ఐ.'శింగనమల నియోజకవర్గం పోలీస్ స్టేషన్ 'ఎస్ఐ విజయ్' వికలాంగురాలపై ఇంత కఠినత్వం ఎందుకో?ఎస్పీ గారు నాకు మీరే" న్యాయం చేయాలి. అంటు మీడియా ముందు కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్న వికలాంగురాలు.

## పూలే కు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 11:**




పల్నాడు జిల్లా నరసరావుపేట పల్నాడు బస్టాండు లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఆయన 199వ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న సిపిఐ నాయకులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం అసమానతలు తొలగిపోవాలని క్రాంతిరేఖ, దీనజనుల జీవితాల్లో వెలుగు రేఖ నింపాలని కలలగన్న మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ సీనియర్నాయకులు ఉప్పలపాడు రంగయ్య, సూరి తదితరులు పాల్గొన్నారు.

## శిరివెళ్ళ లో చలి వేంద్రాలు ఎక్కడా...



ప్రజల దాహాన్ని తీర్చేవారే లేరా...

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

మండే ఎండలు మండల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.దాహార్తిని తీర్చాల్సిన చలివేంద్రాలు మాత్రం ఎక్కడా కనిపించకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఏప్రిల్ మొదలైన వెంటనే ఎండలు విపరీతంగా పెరిగినా , శిరివెళ్ళ మండలంలో ఒక్క చలివేంద్రం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది.రోజూ పనుల నిమిత్తం బయటకు వచ్చే కూలీలు , కార్మికులు , ఆటో డ్రైవర్లు , బస్సు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మజ్జిగ , నీళ్లు పంపిణీ చేస్తూ ప్రజలకు ఉపశమనం కలిగించేవి. కానీ ఈసారి ఎవరూ ముందుకు రాకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది.మండల హెడ్క్వార్టర్గా శిరివెళ్ళకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుంటారు.

## సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 119 వ జయంతి వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




భారతదేశం తొలి ఉద్యమకారుడు, సామాజిక విప్లవ జ్యోతి, అంటురానితనంపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పూరి చర్ల వీర రాఘవయ్య సహకారంతో ఉపాధ్యాయ బృందం రజియా సుల్తానా, నీరజ, మీనాక్షి, విజయభారతి, సీతారామయ్య, సంజీవ, హరి నారాయణ, సూర్యనారాయణ రెడ్డి, తిరుమల కొండయ్య, అశోక్ మరియు విద్యార్థి బృందంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల అర్పించి మహాత్మా జ్యోతిరావు పూలే కి జై భారత్ మాతాకీ జై, జై భారత్, జోహార్ మహాత్మా జ్యోతిరావు పూలే అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే భారత దేశపు గొప్ప సంఘసంస్కర్త, తత్వవేత్త, రచయిత, విద్యావేత్త, సామాజిక విప్లవ జ్యోతి అంటూ కొనియాడారు మహాత్మ జ్యోతిరావు పూలే 1827 మహారాష్ట్రలో జన్మించారు మహాత్మా జ్యోతిరావు పూలే గారు తన భార్య శ్రీమతి సావిత్రిబాయి పూలే గారితో కలిసి మహిళా విద్య కోసం బాలికల కోసం 1848లో పాఠశాలను స్థాపించారు భార్యాభర్తలిద్దరూ 1873లో సత్యశోధక సమాజ్ స్థాపించి బడుగు బలహీన వర్గాల కోసం.

## యు ఐ ఎం ఓ లో బీరం విద్యార్థుల ప్రతిభ -- ఆల్ ఇండియా స్థాయిలో గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



యునైటెడ్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్ (యు ఐ ఎం ఓ) పరీక్షలో బీరం విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో గొప్ప విజయాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక పరీక్షలో బీరం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపించి గోల్డ్ మెడల్స్, నగదు బహుమతులు మరియు సర్టిఫికెట్లు సాధించి పాఠశాలకు గౌరవాన్ని తెచ్చిపెట్టారు.ఈ పరీక్షలో విద్యార్థి బీరం స్వశ్రీత్ రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 9వ ర్యాంక్ సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాడు. అతను గోల్డ్ మెడల్, నగదు బహుమతి మరియు ఆన్లైన్ శిక్షణ తరగతులకు అర్హత సాధించి ప్రతిభను చాటుకున్నాడు.అదేవిధంగా ఏ. మహేష్ నాయుడు, ఆర్. రాజేష్, పి. నరసింహారెడ్డి విద్యార్థులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్లు మరియు ఆన్లైన్ క్లాసులకు అర్హత సాధించి తమ ప్రతిభను నిరూపించారు.మరియు పి. మొహమ్మద్ నౌమన్, ఏ.వి. భువనేశ్వర్, జి. వంశీధర్ యాదవ్, శాంసన్ క్రిస్టియాని, ఎం. కేతన్ నాయుడు, జి. జాశ్రీతారెడ్డి, ఎం. శ్రీజ నని, ఎన్. జితేష్, పి. ఆఫియా సుల్తానా, పి. తన్విత రెడ్డి, పి. వాణిశ్రీ చెన్న వంటి విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్లు సాధించి ఆల్ ఇండియా స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించారు.

## ఆఫీసుల చుట్టూ తిరిగి విసిగిపోయి మాజీ కర్ణం మృతి

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



ఇంటి వెనుక ఉన్న స్థలానికి పొజిషన్ సర్టిఫికేట్ కోసం పదేపదే ఆఫీసుల చుట్టూ తిరిగి విసుగెత్తిన మాజీ కర్ణం చివరికి మరణించాడు. ఈ ఘటన ఉద్యోగుల్లో ఆవేదన కలిగించింది.
ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా ఉద్యోగస్తులు రాజకీయ ఒత్తిడులకు లోనుకాకుండా, నిష్పక్షపాతంగా పని చేయాలని, ఎవరి పక్షంలో న్యాయం ఉంటే వారికి న్యాయం చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## వాటర్ బిల్లు పేరుతో సైబర్ మోసాలు: సీపీ సజ్జనార్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ వాటర్ బిల్లు పేరుతో సైబర్ మోసాలు సీపీ సజ్జనార్
హైదరాబాద్‌లో వాటర్ బోర్డు బిల్లుల పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బిల్లు బకాయి ఉందని, కనెక్షన్ కట్ చేస్తామని భయపెట్టి, ఎవీఔూాదీ ఔూాజు= దీ×ూా ఖూణాూజు.ఖజూాని పేరుతో లింక్ పంపి, దానిని ఇన్‌స్టాల్ చేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఏపీకే ఫైల్ ఇన్‌స్టాల్ చేస్తే మొబైల్ నియంత్రణ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి, బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు మాయమవుతున్నాయని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి బెదిరింపులకు భయపడకుండా, గుర్తుతెలియని ఏపీకే ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయవద్దని తెలిపారు.

## ఐలాపూర్ భూకబ్జాపై హైకోర్టు స్టే లేదు: కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




తెలంగాణ ఐలాపూర్ భూకబ్జాపై హైకోర్టు స్టే లేదు కమిషనర్ రంగనాథ్‌సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపూర్‌లో శనివారం జరిగిన హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైకోర్టు స్టే ఇచ్చిందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ముఖీమ్ అనే వ్యక్తి ప్రభుత్వ భూములను ఆక్రమించి 2006లో నిర్మించిన ఫాంహౌస్‌ను కేంద్రంగా చేసుకుని సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశాడని రంగనాథ్ వివరించారు. "ఐలాపూర్ అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ జరిగిన నిర్మాణాలను మాత్రమే మేము తొలగించాం. సామాజిక మాధ్యమాల్లో హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేసినట్లు తెలిపారు.

# సిపిఐ కార్యాలయ నిర్మాణానికి 10,000 ఆర్థిక సహాయం అందజేత..

**ఉదయం న్యూస్ :దేవనకొండ ఏప్రిల్ 11**



సిపిఐ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి పూర్వపు జిల్లా కార్యదర్శి పి. భీమ లింగప్ప పదివేల రూపాయలు విరాళం అందజేయడం జరిగినది. దేవనకొండ మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిపిఐ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి పూర్వపు సిపిఐ జిల్లా కార్యదర్శి భీమ లింగప్ప తన వంతు ఆర్థిక సహాయంగా శనివారం పదివేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సిపిఐ మండల కార్యదర్శి నరసరావు తెలిపారు.

## బనవాసి గ్రామం వద్ద నిర్మాణంలో ఉన్న ఎమ్మెస్ ఎం ఈ ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ పార్క్ ను ఎమ్మెల్యే బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి సందర్శించారు.

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు మండలం లో టెక్స్టైల్స్ పార్క్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్ రంగ అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ కీలకమని తెలిపారు. పార్క్ స్థాపన ద్వారా చేనేతలకు మెరుగైన అవకాశాలు, ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెటింగ్, ఆధునిక డిజైన్లు, నైపుణ్య అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు.అలాగే ఈ ప్రాజెక్ట్ ద్వారా చేనేతలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి), రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, నేయుగాళ్లు, పట్టణ మరియు మండల కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే దంపతులకు ఘన నివాళులు

**మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి ఎమ్మార్పీఎస్ చిలుకూరి నాగరాజు మాదిగ డిమాండ్**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, ఏప్రిల్ 11:**



భారతీయ సామాజిక విప్లవజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో పల్నాడు బస్టాండ్ నందుగల జ్యోతిరావు పూలే విగ్రహానికి కనుమూరి కోటేశ్వరరావు మాదిగ, ఎం ఎస్ పి పల్నాడు జిల్లా అధ్యక్షులు కూచిపూడి రమేష్ మాదిగ, పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు దొండపాడు సుధాకర్ మాదిగ, పల్నాడు జిల్లా సీనియర్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి పల్నాడు జిల్లా నాయకులు మాట్లాడుతూ " దేశంలో సామాజిక సమానత్వం కోసం, విద్యావ్యాప్తి కోసం,సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం జీవితాంతం కృషి చేసిన మహాత్మా పూలే దంపతులకు "భారతరత్న" ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మహాత్మ పూలే ను గురువుగా గౌరవిస్తూ వారి ఆశయ సాధన కోసం కష్టపడ్డ మరో మహనీయులు బీ ఆర్ అంబేద్కర్, మరియు జగజీవన్ రామ్ సమాజానికి ఎంతో సేవలందించారు అని అన్నారు. ఈ ముగ్గురు మహనీయుల స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ పేరుకు మాదిగ కులం పేరుతో ఉన్న ఎమ్మార్పీఎస్ అయినా కూడా ఈ సమాజంలో సామాజిక వివక్షతో నిరాదరణ అసమానతలు అణిచివేత కు గురవుతున్న వర్గాల పక్షాన మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పోరాటం చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా మహనీయులు కలలుగన్న సమ సమాజం స్థాపనే లక్ష్యంగా ముందుకు పోతామని సందర్భంగా గుర్తు చేస్తున్నాము అని అన్నారు.

## సమాన హక్కులు -- సమగ్ర అభివృద్ధి:- పూలే ఆశయాలను నిజం చేస్తున్న కూటమి ప్రభుత్వం :- మంత్రాలయం టిడిపి ఇన్చార్జి

ఈ రోజు అణగారిన వర్గాల ఆశాజ్యోతి, మహనీయుడు జ్యోతిరావు పూలే గారి జయంతిని పురస్కరించుకొని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి గారు తెలిపారు.
ఈ సందర్భంగా లిమంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ గారు మాట్లాడుతూ పూలే గారు సమాజంలో ఉన్న కుల వివక్షను ఎదుర్కొని, మహిళల విద్యకు పునాది వేసిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. సమాన హక్కులు అందరికీ అందాలని జీవితాంతం పోరాడిన హోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు.అలాంటి మహానుభావుల ఆశయాలను కొనసాగిస్తూ, మాన్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళల సాధికారతతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సమాన సమాజ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం





కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ప్రత్యేకంగా బీసీ వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తీసుకున్న ముఖ్య నిర్ణయాలు:2024--25లో సుమారు ?39,000 కోట్ల నిధులు కేటాయింపు2025--26లో ?47,000 కోట్లకు పైగా బడ్జెట్ పెంపుబీసీల కోసం ప్రత్యేకంగా ?51,000 కోట్ల వరకు ఖర్చు లక్ష్యంఈ ఏడాదిలోనే బీసీ సంక్షేమానికి ?15,000 కోట్ల వ్యయంస్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు అమలుచట్టసభల్లో 33% రిజర్వేషన్ల కోసం చర్యలుబీసీ కుల గణనకు నిర్ణయం -- మరింత న్యాయం కోసం కీలక అడుగుబీసీల రక్షణకు ప్రత్యేక చట్టపరమైన చర్యలుయువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి పథకాలుమత్స్యకారులు,నాయీబ్రాహ్మణులు, సొరగాళ్లు వంటి వృత్తి ఆధారిత వర్గాలకు ఆర్థిక సహాయం పెంపువిద్యార్థులకు హాస్టల్స్, కోచింగ్, ఉచిత విద్యా సదుపాయాలుఆదరణ 3.0 వంటి పథకాల ద్వారా స్వయం ఉపాధికి ప్రోత్సాహంఈ కార్యక్రమాలు అన్నీ పూలే గారి ఆశయాలను నిజం చేసే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు.అయితే గతంలో. ొా. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని విమర్శించారు.బడుగు, బలహీన వర్గాలపై దాడులు పెరగడం, మహిళలపై జరుగుతున్న దారుణాలను అరికట్టడంలో విఫలం కావడం, రాజ్యాంగ హక్కులను తగ్గించే విధంగా అవకాశాలు కుదించడం వంటి చర్యలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగించాయని అన్నారు. ఆర్థిక సహాయాలు సరైన విధంగా అందక పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రజల స్వరాన్ని అణిచివేసే పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు.

# వర్ణవివక్షకు వ్యతిరకంగా పోరాడిన మహానుభావుడు

**పూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి**

హైదరాబాద్: వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.



**ఘనంగా మహాత్మజ్యోతి రావు పూలే జయంతి కార్యక్రమం**

**హోలగుంద ఉదయం న్యూస్**

మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ నందు సామాజిక న్యాయం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాలికలకు విద్య హక్కు కల్పించిన ప్రథమ యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య చిన్న యాట శేషగిరి మురళీధర్ భాష జాకీర్ గిరి బాగోడి రామ వెంకటేష్ దుర్గయ్య జనసేన పార్టీ కన్వీనర్ అశోక్ వీరేష్ బుద్ధప్ప ఈరప్ప ఆదం ఈ ప్రోగ్రాం లో బహుజన నాయకులు అందరూ కలిసి పెద్ద ఎత్తున కూటమి నాయకులు ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**హోళగుంద ఉదయం న్యూస్**



మండల కేంద్రంలో కోట వీధిలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి దేవాలయం నందుశ్రీ ఆంజనేయ స్వామికి జలాభిషేకం పంచామృత అభిషేకం బిల్వార్చన ఆకు పూజ పెద్ద ఎత్తున పూలమాలతో అలంకరణలు భక్తులు దేవునికి నైవేద్యం అర్పించి తమ మొక్కుబొడ్లు తీర్చుకున్నారు అలాగే అన్ని గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు భక్తులు నిర్వహించారు

# ఆత్మరక్షణలో కాంగ్రెస్ !

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అవినీతి కొట్టుకు పోయింది. వారిని విచారిస్తామన్న కేసులు వెనక్కి పోయాయి. కాళేశ్వరం, కార్ రేసు, ధరణివంటి వన్నీ ఇప్పుడు వెనక్కి పోయాయి. పదేపదే బిఆర్ఎస్ నేతలపై అవినీతి ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అయినా బిఆర్ఎస్ నేతల అవినీతి గురించి నిరూపించలేకపోయారు. ఇది యాదృచ్ఛికమా లేక మరేదైనా కారణం ఉందా అన్నది తెలియదు. ఈ క్రమంలో కాంగ్రెస్ మంత్రులపై అవినీతి అంశం తెరపైకి వచ్చింది.మంత్రులం దరిపైనా అంతో ఇంతో బురదపడుతూనే ఉంది. ప్రధానంగా మంత్రి పొగులేటిపై విపరీతమైన ఆరోపణలు వస్తున్నాయి. వాటిని ఆయన ఖండిస్తున్నా...ప్రజల్లో నమ్మకం కలగడం లేదు. తమపై బురదజల్లుతున్నారని మంత్రులు పొంగులేటి తదితరులు అంటున్నారు. నిప్పులేనిదే పొగరాదు. ప్రభుత్వంలో ఉంటూ అవినీతి గురించి ఆరోపణలు వచ్చినప్పుడు నేరుగా స్పందించాలి. నిజనిర్ధారణ జరగాలి. ముఖ్యంగా నాదర్‌గుల్ భూములపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఆయన తనయుడకి భాగం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అక్కడి భూములు ప్రభుత్వానివే అయితే చర్యలు తీసుకుని ఉంటే నమ్మకం కలిగేది. కానీ అలా జరగలేదు. ఇవి ప్రభుత్వ భూములే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియా సమావేశంలో చెప్పి కంపెనీలకు వత్తాసు పలికారే గానీ రైతుల గురించి ఒక్కమాటైనా చెప్పలేదని తాజాగా రైతులు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేతలను విమర్శించడం కాదు, రైతులకు ఏం చేస్తదో చెప్పాలని పట్టుబట్టారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా.. మీరే న్యాయం చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో నాదర్‌గుల్ రైతులు కదంతొక్కారు. దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న భూములకు దూరమై భూపోరాటానికి దిగిన రైతు కుటుంబాలు.. శుక్రవారం మరోసారి తమ భూముల వద్దకు వెళ్లి ప్రైవేట్‌సైన్యంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ నేతలను కడిగిపారేసిన నాదర్‌గుల్ రైతులు ఃూజకీయాలు చేయడం మానుకొని రైతులకు ఎలా న్యాయం చేస్తారో చెప్పాలని నాదర్‌గుల్ రైతులు కాంగ్రెస్ నేతలకు తెగేసి చెప్పారు. ప్రతిరోజూ రైతులు వంటావార్పుతో పాటు పలు రీతుల్లో నిరసన కొనసాగిస్తుండగా భూపోరాటానికి బీఆర్ఎస్ సహా వామపక్ష పార్టీలు, ఇతర ప్రజాసంఘాలు వారికి మద్దతు పలికాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం సంఘీభావం తెలుపుదామని భావించారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతల ఆదేశానుసారం స్థానిక నాయకులు శుక్రవారం రైతుల వద్దకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. వచ్చీరాగానే గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితాఇంద్రారెడ్డిపై ఆరోపణలు గుప్పించడంతో రైతులు అడ్డుకున్నారు. రెండున్నరేండ్లుగా భూముల్లోకి వెళ్లనివ్వకుండా ప్రైవేట్ కంపెనీలు ఇబ్బందులు పెడుతుంటే ఎందుకు పట్టించుకోలేదని రైతులు నిలదీశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పెద్దల వద్దకు వెళ్తే ఎవరూ న్యాయం చేయలేదని, గోడు వినలేదని ప్రశ్నించారు. రైతులు మాటలతో ఎదురుదాడి చేయడంతో హస్తం నేతలు కంగుతిన్నారు. ఏదో అనుకుంటే ఏదో జరిగిందని వారి ప్రశ్నలకు సమాధానం చెప్పకుండానే వెనుదిరిగారు. వాస్తవానికి రైతుల్లో విభేదాలు సృష్టించేందుకే కాంగ్రెస్ నేతలు వచ్చారని పలువురు రైతులు ఆరోపించారు.ఆ కంపెనీలు వేసిన రేకుల కంచెను దాటుకొని, పోలీసులు, బౌన్సర్లను సైతం లెక్క చేయకుండా భూముల్లోకి చొచ్చుకొని వెళ్లారు. ఈ అనూహ్య పరిణామాలతో అక్కడ కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొన్నది. తమకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్‌ను తీసుకొని లోపలికి పోయేందుకు రైతులు ప్రయత్నించగా పోలీసులు మెయిన్ గేటు వద్దే నిలువరించారు. చాలాసేపు వాగ్వాదం చేసిన తర్వాత గేటు తీసి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు.



రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల

## పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ


ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.

# డెకాయిట్ బ్లాక్ బస్టర్ అందుకోవాలి



సుప్రియను అభినందిస్తూ సమంత పోస్ట్ కొన్ని రోజుల నుంచి సోషల్ మీడియాలో 'డెకాయిట్' సందడి కనిపిస్తోంది. అడివి శేష్ హీరోగా షానియల్ డియో తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌కు అందరూ ఆల్ ది బెస్ట్ చెబుతున్నారు. తాజాగా నటి సమంత టీమ్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ చిత్ర నిర్మాత సుప్రియను ఉద్దేశించి ఇన్‌స్టాలో స్టోరీ పెట్టారు. 'సుప్రియ.. 'డెకాయిట్' కోసం నువ్వు పడిన కష్టం, నీ పట్టుదల, సినిమాపై నీకున్న అంకితభావం అన్నీ నేను స్వయంగా చూశాను. బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడానికి నీకంటే ఎవరూ అర్హులు కారు. దేవుడి ఆశీస్సులు నీకు ఎప్పుడూ ఉండాలి' అని సమంత అన్నారు. 'డెకాయిట్' విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్‌కు ముందుగానే శుభాకాంక్షలు తెలిపారు. రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. శేష్ సరసన మృణాల్ నటించగా.. బాలీవుడ్ నటుడు, దర్శకుడు అనురాగ్ కశ్యప్ విలన్‌గా కనిపించనున్నారు. విడుదల తేదీ ప్రకటించిన నాటినుంచి చిత్రబృందం జోరుగా ప్రచారం చేసి సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది. టీజర్, ట్రైలర్ ఆకట్టుకునేలా ఉండడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం



రమ్యకృష్ణ కూడా కీ రోల్ అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది.ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం.



ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

**ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక**

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు.ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు.సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.





# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు



వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.

## హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పెళ్లి ఖరారు..



ఏప్రిల్ 29న వివాహం టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పి ఒక ఇంటివాడు కాబోతున్నాడు. టాలీవుడ్ యాక్షన్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ త్వరలోనే బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్ బై చెప్పి ఒక ఇంటివాడు కాబోతున్నాడు. ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె కావ్య రెడ్డితో ఆయన వివాహం నిశ్చయమైంది. తాజాగా వీరిద్దరి పెళ్లికి సంబంధించి జరిగిన 'లగ్నపత్రిక' వేడుక ఫోటోలు,వీడియో లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు తమ ప్రియతమ హీరోకు శుభాకాంక్షలు తెలుపుతుండటంతో బెల్లంకొండ వారి ఇల్లు పెళ్లి సందడితో కళకళలాడుతోంది. ఆ విశేషాలు చూద్దాం.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.